

మందమర్రిలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీగా వస్తున్న చెన్నూర్ ఎమ్మెల్యే అభ్యర్థి, విప్ బాల్క సుమన్



సిర్పూర్(టీ) కోనేరు వంశీకి స్వాగతం పలుకుతున్న చీలపల్లి గ్రామస్తులు

# ప్రగతికే పట్టం కట్టాలి

- ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులు
- నియోజకవర్గాల్లో విస్తృతంగా ప్రచారం
- పల్లెలు, పట్టణాల్లో అపూర్వ స్వాగతం
- గులాబీ గూటికి భారీగా వలసలు



ఆసిఫాబాద్‌లో విజయ సంకేతం చూపుతున్న అభ్యర్థి కోవ లక్ష్మి

**పదేళ్లలో ప్రభుత్వం** చేపట్టిన ప్రగతిని చూసి పట్టం కట్టాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులు ప్రజలను కోరారు. బుధవారం మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల్లోని నియోజకవర్గాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి.. ఆప్యాయంగా పలకరించారు. మ్యానిఫెస్టో గురించి అవగాహన కల్పించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తెలంగాణకు చేసిందేమీ లేదని.. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అండగా నిలుస్తున్నారని వివరించారు. కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే అందుబాటులో ఉండి సేవ చేస్తామని చెప్పుకొచ్చారు. ఆసిఫాబాద్ జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి, మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు, బెల్లంపల్లి ఎమ్మెల్యే చిన్నయ్య, విప్ బాల్క సుమన్ సభలు, సమావేశాలు, రోడ్‌షోలు నిర్వహించి ఓటర్లను ప్రసన్నం చేసుకున్నారు. ఇక పలుచోట్ల కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు.



శ్రీరాంపూర్ : బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ పార్టీ యూత్ సభ్యులతో దివాకర్‌రావు



బెల్లంపల్లి : పార్టీలో చేరిన ఉప సర్పంచ్‌లతో ఎమ్మెల్యే చిన్నయ్య



రెబ్బెన : బీఆర్ఎస్ అభ్యర్థి కోవ లక్ష్మి కూతురుతో కలిసి నినాదాలు చేస్తున్న మహిళలు



రెబ్బెన : గోలేటిటౌన్‌షిప్-డీ టైప్ క్వార్టర్స్ లో నినాదాలు చేస్తూ..




మందమర్రిలో కండువాలు కప్పి యువకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న విప్ బాల్క సుమన్



రెబ్బెన : టీ తయారు చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి కూతురు కోవ మాన్విత



జన్నారం : దేవునిగూడలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న భూక్య జాన్సన్‌నాయక్